ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కుమరం భీం జిల్లా వార్తలు
8
బుధవారం 10 సెప్టెంబరు 2025





కలెక్టర్ వెంకటేష్ దోత్రేను కలిసిన జీపీవోలు

గ్రామాల్లో రెవె'న్యూ' పాలన

- జీపీవోల నియామకంతో సేవల పునరుద్ధరణ
- జిల్లాలో 170 క్లస్టర్ల ఏర్పాటు
- విధుల్లో చేరిన 52 మంది సిబ్బంది
- అందుబాటులోకి రానున్న సేవలు

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సుమారు నాలుగేళ్ల క్రితం గ్రామాల్లో దూరమైన రెవెన్యూ సేవలు మళ్లీ మొదలయ్యాయి. గత ప్రభుత్వం గ్రామాల్లో రద్దు చేసిన రెవెన్యూ వ్యవస్థకు పూర్వవైభవం వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు వేల మంది గ్రామ పాలన అధికారులకు హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియామక పత్రాలు అందజేయగా కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే క్లస్టర్ గ్రామపం చాయతీలను కేటా యిస్తూ సోమవారం నియామక పత్రాలను అందిం చారు. జిల్లాలో 335 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటి పరిధిలో 170 క్లస్టర్లుగా ఏర్పాటు చేసి జీపీవోలను నియమించారు. వీఆర్‌ఏ, వీఆర్‌వోల నుంచి అర్హత ఉన్న వారిని రాత పరీక్ష ద్వారా 52 మంది జీపీవోలుగా ఎంపిక కాగా మిగతా జూనియర్ అసి స్టెంట్లను ఇన్‌చార్జి జీపీవోలుగా నియమించారు. దీంతో భూభారతి పోర్టల్, రెవెన్యూ రికార్డుల నిర్వహ ణ, ఫిర్యాదులు వేగంగా పరిష్కారం కానున్నాయని చెబుతున్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో..

గ్రామీణ ప్రాంతాల్లో రెవెన్యూ సేవల కోసం 2007 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదే శ్‌లో వీఆర్‌ఏ, వీఆర్‌వో వ్యవస్థను తీసుకువచ్చారు. వీఆర్‌ఏ, వీఆర్‌వో వ్యవస్థపై వచ్చిన అవినీతి ఆరోపణల నేపథ్యంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం రెవెన్యూ విభాగంలో వీఆర్‌ఏ, వీఆర్‌వోవ్యవస్థను రద్దు చేసింది. అప్పటి నుంచి సర్వీసు కోల్పోయి కేడర్ తగ్గించుకొని వివిధ శాఖల్లో వీఆర్‌వో, వీఆర్‌ఏలు చాలా ఇబ్బందులు పడుతూ పని చేశారు. అప్పట్లో కొన్ని నెలల పాటు సర్దుబాటు కూడ చేయక పోవడంతో ఏంచేస్తారో తెలియక అవస్తలు పడ్డారు. ప్రస్తుతం ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతి చ ట్టాన్ని తీసుకు వచ్చి ప్రత్యేక పోర్టల్‌ను ఏర్పాటు చే సింది. గతంలో రెవెన్యూ రికార్డులు నిర్వహించిన వీఆర్వో, వీఆర్‌ఏలు లేక పోవడంతో భూ వివదాల పరిష్కారం వేగవంతంగా జరుగక పోవ డంతో ప్రభుత్వం రెవెన్యూ క్లస్టర్లను ఏర్పాటు చేసి గ్రామపాలన అధికారులుగా నియమించారు. ఇందు కోసం వీఆర్‌ఏ, వీఆర్వోల విద్యా అర్హతల అధారంగా రాత పరీక్ష నిర్వహించి ఎంపికైన వారికి విదులను అప్పగించారు.

మళ్లీ గ్రామ పరిపాలన వ్యవస్థ..

జిల్లాలో 170 రెవెన్యూ క్లస్టర్లలో మళ్లీ గ్రామ పరిపాలన వ్యవస్థ మొదలైంది. గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థ రద్దు చేసిన తర్వాత భూ వివదాల పరి ష్కారం జఠిలంగా మారింది. చిన్న విషయానికి కూ డా రెవెన్యూ కార్యాలయాల చుట్టూ లేదా కలెక్టర్ వద్దకు వెళ్లాల్సి రావడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అప్పిలేట్ అథారిటీగా ఉన్న ఆర్డీవో, అదనపు కలె క్టర్, కోర్టులు కూడా లేక పోవడంతో కలెక్టర్ లేదా కోర్టుకు వెళ్లడమే అన్నట్లుగా మారింది. జీపీఓల నియామకం తర్వాత ప్రభుత్వం వారికి మార్గదర్శ కాలను జారీ చేసింది. గతంలో ఉన్న వీఆర్వో, వీఆర్‌ఏ విదులతో పాటు భూభారతి, రెవెన్యూ సమస్యల పరిష్కారంలో కీలకంగా పని చేయాల్సి ఉంటుంది. గ్రామస్థాయిలో అన్ని ధృవ పత్రాల జారీలో విచారణ నిర్వహించనున్నారు. విద్యార్హత, నివాసం, కులధ్రు వీకరణ పత్రాల జారీకి విచారణలు ప్రభుత్వ భూ ములు, చెరువులు, కుంటలు, చెట్ల పరిరక్షణ, భూము ల సర్వే, కొలతలకు సహాయకులుగా వ్యవహరిస్తారు. సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ధిదారులను గుర్తించడం గ్రామ స్థాయిలో శాఖల మధ్య సమన్వయ కర్తలుగా కూడా వ్యవహరిస్తారు.

నియామకపత్రాలు అందజేశాం..

- వెంకటేష్ దోత్రే, కలెక్టర్

కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 52 మంది గ్రామ రెవెన్యూ అధికారులను కేటాయించి నియామకపత్రాలను అందజేస్తాం. జిల్లాలో 170 రెవెన్యూ క్లస్టర్లలో గ్రామపరిపాలన అధికారులను నియమిం చాం. గ్రామ పరిపాలన అధికారుల నియామకంతో గ్రామాల్లో భూ వివాదాలను త్వరగా పరిష్కరించే అవకాశం ఉంటుంది.

ప్రజలకు సకాలంలో వైద్యం అందించాలి



వివరాలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

వాంకిడి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) గ్రామాల్లో జ్వరాలు పెరుగుతున్న కారణంగా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు సకాలంలో వైద్యం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలను మంగళవారం తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, రోజు వచ్చే రోగుల వివరాలు, నిల్వ ఉన్న మందుల వివరాల రికార్డులను పరిశీలించారు. గ్రామాల్లో జ్వరాలు ఎలా ఎన్నాయని వైద్యాధికిరిని అడిగి తెలుసుకు న్నారు. వైద్యశాలలో మలేరియా, డెంగీ లాంటి విష జ్వరాలు నమోదుపై ఆరా తీశారు. వైద్య సిబ్బంది వైద్యశాలలో అందుబాటులో ఉండాలన్నారు. ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం చికిత్స వార్డును సందర్శించారు. చికిత్స పొందుతున్న వారిని ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మండలంలోని చౌపన్‌గుడ గిరిజన ఆశ్రమ పాఠ శాలలో ఐదో తరగతి చదువుతున్న వరలక్ష్మి జ్వరంతో చికిత్స పొందు తుండడంతో ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుకున్నారు. వైద్యులు ఎప్పిటికప్పుడు పర్యవేక్షిస్తూ మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఖాజా అజీజోద్దీన్, వైద్యాధికారి వినయ్, కార్యదర్శి శివ ఉన్నారు.

అధికారులు పట్టించుకోవాలి

కాగజ్‌నగర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణంలోని సర్‌సిల్క్‌చౌరస్తాలో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్ ప్రజలకు ఏ మాత్రం ఉపయోపగడడం లేదని, అధికారులు పట్టించుకొని వినియోగంలోకి తీసుకురావాలని డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టీకానంద్, గొడిసెల కార్తిక్ అన్నారు. స్థానికంగా మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. పబ్లిక్ టాయిలెట్ నిర్వహణపై అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఈ టాయిలెట్‌పై నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పబ్లిక్ టాయిలెట్‌ను వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. సమావేశంలో నాయకులు ఎస్‌కె నిజాం, అబ్దుల్లా, నహీం, కమర్, అలీల్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ఎస్ కళాకారుల జిల్లా కార్యవర్గం

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల జిల్లా కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు జిల్లా పౌర సంబంధాలశాఖ అధికారి వై సంపత్‌కుమార్ అధ్యక్షతన ఎన్నికలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా గుడిసెల బాపు, గౌరవ అధ్యక్షు డిగా మోహన్‌నాయక్, ఉపాధ్యక్షురాలిగా వెన్నెల, ప్రధాన కార్యదర్శిగా పురుషోత్తం, కోశాధికారిగా సోమశేఖర్, సహాయ కార్యదర్శిగా శిరిషలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డీపీఆర్వో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు.

గంజాయి సాగు చేస్తున్న ఒకరి రిమాండ్

లింగాపూర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): గంజాయి సాగు చేస్తున్న ఎల్లాపటార్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించామని జైనూర్ సీఐ రమేశ్ అన్నారు. సీఐ రమేశ్, లింగాపూర్ ఎస్సై గంగన్న తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఎల్లాపటార్ గ్రామానికి చెందిన రైతు తన వ్యవసాయ చేనులో గంజాయి మొక్కలు సాగుచేస్తున్నాడని సమాచారం రావడంతో పోలీసులు తనిఖీ చేశారు. ఈ మేరకు 24 గంజాయి మొక్కలు లభించడంతో పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.

ఆదివాసీ మహిళ కుటుంబాన్ని ఆదుకోవాలి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్

కాగజ్‌నగర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సిర్పూర్ నియోజకవర్గంలోని చిన్న మాలిని గ్రామానికి చెందిన కొర్రం శ్రీదేవి అనే గర్భిణి మహిళ రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఇటీవల అధిక రక్త స్రావంతో బాబుకు జన్మనిచ్చి చనిపోయిందని, ఆమె కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ అన్నారు. మాలిని గ్రామాన్ని మంగళవారం సందర్శించి శ్రీదేవి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు శ్రీదేవి మరణానికి రాష్ట్రప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇంత జరిగిపా ఎమ్మెల్యే, అధికారులు పరామర్శించక పోవడ దారుణమన్నారు. ఎమ్మెల్యే హరీష్‌బాబు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు లెండుగురే శ్యాంరావు, కొంగ సత్యనారాయణ, చాంద్ పాషా, అస్లాం, వాసు, పోచం, సారయ్య, బొజ్జు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం

లింగాపూర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): దేశంలో జీఎస్టీపై సంస్కరణలు తీసుకొచ్చిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి మండలకేంద్రంలో బీజేపీ నాయకులు మంగళవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు సురేష్ మాట్లాడారు. పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీపై సంస్కరణలు తీసుకరావటం హర్షణీయమని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు హిరామన్, అశోక్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పనులను వేగవంతం చేయాలి

కౌటాల, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగవంతం చేయాలని ఎంపీడీలో కోట ప్రసాద్ అన్నారు. ముత్తంపేటలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను మంగళవారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో కార్యదర్శి రమేశ్, సాయికృష్ణ పాల్గొన్నారు.

విధులను నిర్లక్ష్యం చేయొద్దు

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): గ్రామపాలన అధికారులు తమ విధులను నిర్లక్ష్యం చేయొద్దని తహసీల్దార్ రియజ్‌అలీ అన్నారు. ఆసిఫాబాద్ మండలానికి కేటాయించిన జీపీవోలు మంగళవారం తమ జాయి నింగ్ రిపోర్టును తహసీల్దార్‌కు అందజేశారు. కార్యక్రమంలో డీటీ పోచయ్య పాల్గొన్నారు.

నేడు వైద్య శిబిరం

వాంకిడి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో బుధవారం మధుమేహం, బీపీ ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో ఖాజా అజీజోద్దీన్ తెలిపారు. మండలంలోని మధుమేహం, బీపీ ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కాళోజీ ఆశయాలను కొనసాగిద్దాం



కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు

ఆసిఫాబాద్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను తన నవలల ద్వారా తెలియజేసిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు ఆశయాలను కొనసాగిద్దామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రజాకవి కాళోజీ జయంతి వేడుకలకు కలెక్టర్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్షర రూపం దాల్చిన ఒక సిర చుక్క లక్ష మెదళ్లకు కదలిక తీసుకువస్తుందని కాళోజీ చాటి చెప్పారని అన్నారు. కాళోజీ ఆశయ సాధనకు కృషి చేసి జిల్లాను అభివృద్ధి ముందంజలో ఉంచాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్పీ కాంతిలాల్ పాటిల్, అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సజీవన్ పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌రూరల్, (ఆంధ్రజ్యోతి): మహనీయుల బాటలో నడవాలని మహత్మ జ్యోతిబాపూలే గురుకులాల రీజినల్ కో ఆర్డినేటర్ శ్రీధర్ అన్నారు. ప్రజాకవి కాళోజీ జయంతిని పురష్కరించుకొని మండలంలోని బాబాపూర్ ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన తెలంగాణ భాషా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు పాఠశాలలోని వంటగది, స్టోర్‌రూంలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న వసతులపై ఆరా తీశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుకన్య పాల్గొన్నారు.

కాగజ్‌నగర్, (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెట్రోల్‌పంపు పాఠశాలలో మంగళవారం కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు వెంకట రాజమయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రజల నిత్య జీవితంలో వాడే పదాలతో విప్లవాత్మక కవితలు రాసి, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మహాకవి కాళోజీ అన్నారు. మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాల కాగజ్‌నగర్ బాలురు-1లో కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రోమి ప్రతిభ సర్‌సిల్క్ బాయ్స్ ప్రధానోపాధ్యాయులు పర్శ చంద్రశేఖర్, రిసోర్స్ పర్సన్ సుందిళ్ల రమేష్, మైనార్టీ గురుకుల పాఠశాల, కాగజ్‌నగర్ బాలుర-1 ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, సుధాకర్, స్వాతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెలుగు ఆవశకృతపై తెలుగు ఉపాధ్యాయులు వివరించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

కాగజ్‌నగర్ టౌన్, (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాళోజీ నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీదేవి, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీనరసింహం మాట్లాడుతూ కాళోజీ తొలి దశ తెలంగాణ ఉద్యమంలో ముందున్నారన్నారు. కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ భాషా దినోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్ఎస్ కోఆర్డినేటర్ దత్తాత్రేయ, లెక్చరర్లు, జనార్ధన్, శారద, వెంకటేశం, రాజేశ్వర్ పాల్గొన్నారు.



కాగజ్‌నగర్‌లో కాళోజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఉపాధ్యాయులు

కౌటాల, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కోట ప్రసాద్ కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఏపీవో పూర్ణిమా, కార్యదర్శి సాయికృష్ణ, కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూరు, (ఆంధ్రజ్యోతి): తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రామ్మోహన్ ఆధ్వర్యంలో కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డీటీ బీమ్లానాయక్, ఆర్‌ఐ అచ్యుతరావు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల ఆందోళన



వాంకిడిలో యూరియా కోసం వేచి ఉన్న రైతులు

వాంకిడి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): యూరియా పంపిణీలో ప్రాథమిక సహకార సంఘం అధికారులు ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నారని నిరసిస్తూ మంగళవారం పీఏసీఎస్ ఎదుట రైతులు ఆందోళనకు దిగారు. యూరియా కోసం రోజుల తరబడి పీఏసీఎస్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుందని రైతులు మండిపడుతున్నారు. మూడు నెలల క్రితం యూరియా కోసం పట్టాదారు పాసుపుస్తకాల జిరాక్స్ పత్రాలు ఇస్తే ఇప్పటి వరకు అందించలేదని రైతులు వాపోతున్నారు. ముందు ఇచ్చిన పత్రాలను పక్కన పెట్టి కొత్తవారికి యూరియా ఇస్తున్నారని చెబుతున్నారు. రోజుల తరబడి యూరియా కోసం కార్యాలయం చుట్టు తిరుగుతూ ఉండాలా అంటు వాగ్వాదానికి దిగారు. సీరియల్ ప్రకారం యూరియా అందించాలని రైతులు డిమాండ్ చేశారు. అనంతరం పోలీసు బందోబస్తు మధ్య యూరియా పంపిణీ చేశారు. లోడ్ ఎరువులు రావడంతో ఎకరానికి ఒక బస్తా చొప్పున అందచేసినట్లు చెబుతున్నారు.

కాగజ్‌నగర్, (ఆంధ్రజ్యోతి): యూ రియా సరఫరా చేయాలని మంగళవారం కాగజ్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయ సమీపంలోని రోడ్డుపై ధర్నా చేశారు. ఈ సంద ర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ తమకు కూపన్లు ఇచ్చి ఇంత వరకు యూరియా సరఫరా చేయడం లేదన్నారు. అధికారులు యూరియాను త్వరలోనే అందరికి అందజేస్తామని పేర్కొనడంతో ధర్నాను విరమించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

దహెగాం, (ఆంధ్రజ్యోతి): ఎరువుల కోసం రైతులకు పాట్లు తప్పడం లేదు. యూరియా కోసం గత 20 రోజులుగా యూరియా వచ్చిన విషయాన్ని తెలుసుకొని మంగళవారం రైతులు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్దకు చేరుకొని క్యూలో చెప్పులు పెట్టారు. ఒక్క రైతుకు 2 నానో, 2 యూరియా బస్తాలు పంపిణీ చేసినట్లు పీఏసీఎస్ సీఈవో బక్కయ్య, తెలిపారు. రైతులకు 444 యూరియా బస్తాలు 444 నానో స్ప్రే బాటిళ్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సిబ్బంది నారాయణ, జీవన్ పాల్గొన్నారు.



దహెగాంలో చెప్పులను వరుసలో పెట్టిన రైతులు

రెండు నెలల నుంచి..

యూరియా కోసం రెండు నెలల నుంచి తిరుగుతున్నా. జూలైలో పట్టాదారు పుస్తకం జిరాక్స్ ధ్రువపత్రాలు పీఏసీఎస్ కార్యాలయంలో అందించాను. రెండు నెలల నుంచి యూరియ కోసం కార్యాలయం చట్టు తిరుగున్నా పత్రాలు తీయలేదు. కార్యాలయం సిబ్బంది ఫోన్ చేసి ఓటీపీ అడిగితే చెప్పాను. సార్ నాకు యూరియా ఇవ్వాలని అడిగాను. నువ్వు యూరియా తీసుకుపోయావని, మళ్లీ రాదని చెబుతున్నారు.

- కోరెంగ పర్వత్‌రావు, రైతు

సంక్షిప్తం..

ఆసిఫాబాద్, (ఆంధ్రజ్యోతి): ఈ నెల 13న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకొవాలని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్, సిర్పూ ర్(టి) కోర్టులలో జాతీయ లోక్ అదాలత్‌ల ద్వారా రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు.

కెరమెరి, (ఆంధ్రజ్యోతి): జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని ఎలువురు ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపీడీవో కార్యాల యంలో అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో ఆడే ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కెరమెరి, (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాల పనులతో పాటుగా విద్యా సంస్థలు పాఠశాల యూనిఫాం సహా అదనపు పనులు చేస్తున్న వీవోఏలకు కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ కోరారు.

బెజ్జూరు (ఆంధ్రజ్యోతి): బారేగూడ టీడబ్ల్యూపీ ఎస్ పాఠ శాలలో సీఆర్టీగా పని చేస్తున్న తొరైం శంకర్ ప్రసాద్ అనారోగ్యంతో మృతి చెందగా డీడీ రమాదేవి ఆదేశాల మేరకు ఆయన కుటుంబానికి సోమిని గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రదా నోపాధ్యాయుడు భిక్షమయ్య ఆధ్వర్యంలో రూ.10వేలు అందజేశారు.

రైసు మిల్లులో రేషన్ బియ్యం పట్టివేత

దహెగాం, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): దహెగాం మండల కేంద్రం సమీపంలోని వాసవి మోడ్రన్ రైసు మిల్లులో సోమవారం అర్ధరాత్రి 54 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంటు డీటీలు రాజ్‌కుమార్, శ్రీనివాస్ పట్టుకున్నట్లు తహసీల్దార్ మునావర్ షరీఫ్ మంగళవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కన్నెపెల్లి మండలం టేకులపల్లి గ్రామం నుంచి 54 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని టీఎస్19 టి-8902 బొలెరో వాహనంలో రైసు మిల్లులో అన్‌లోడ్ చేస్తుండగా ముందస్తుగా వచ్చిన సమాచారం మేరకు డీటీలు పట్టుకున్నట్లు వివరించారు. బియ్యాన్ని పంచనామా నిర్వహించి బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని రేషన్ దుకాణం-1లో అప్పగించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా రైస్ మిల్లు యజమాని సూర సందీప్, విగ్నేష్, బియ్యం వ్యాపారి గుల్బం రాకేష్ బొలెరో వాహనం డ్రైవర్ మానెపల్లి అభిషేక్‌లపై కేసు నమోదు చేసినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. వాహనాన్ని సీజ్ చేసి దహెగాం పోలీసులకు అప్పగించినట్లు తహసీల్దార్ వివరించారు. రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లబ్ధిదారులు సైతం రేషన్ బియ్యం ఎవరికీ విక్రయించకూడదని అధికారులు సూచించారు.

35 శాతం లాభాల వాటాను వెంటనే చెల్లించాలి



మాట్లాడుతున్న టీబీజీకేఎస్ అధ్యక్షుడు రాజిరెడ్డి

రెబ్బెన, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాలను ప్రకటించిన వెంటనే లాభాల్లో 35 శాతం లాభాల వాటాను చెల్లించాలని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. గోలేటి సీహెచ్‌పీలో మంగళవారం నిర్వహించిన ద్వారా సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సెంట్రల్ కమిటీ వైస్ ప్రసిడెంట్ దరవాత్ మంగీలాల్, ఏరియాకార్యదర్శులు సంపత్, వెంకటేశ్వర్లు, సెంట్రల్ కమిటీ నాయకులు చంద్రశేఖర్, సమ్మయ్య పాల్గొన్నారు.

పిడుగుపాటుకు మహిళ మృతి

బెల్లంపల్లి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పాతబెల్లంపల్లి గ్రామానికి చెందిన జెల్ల పద్మ(40) అనే మహిళ పిడుగుపాటుతో మృతి చెందినట్లు తాళ్లగురిజాల ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం పాతబెల్లంపల్లి గ్రామానికి చెందిన మహేందర్ పత్తిచేనులో కలుపుతీసేందుకు పావని, అంజలి, భాగ్యలతో కలిసి పద్మ పనికి వెళ్లింది. ఈ క్రమంలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడింది. వర్షం పడే సమయంలో పత్తి చేనులో పని చేస్తున్న సమయంలో పిడుగు పడడంతో అక్కడికక్కడేమృతి చెందింది. ఆమెతో పని చేస్తున్న వారు పిడుగు పడిన ప్రాంతానికి కొంచం దూరంలో ఉండడంతో ప్రమాదం నుంచి బయట పడ్డారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పెద్ద ధర్మారంలో పిడుగు

కాసిపేట, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): పెద్ద ధర్మారంలో మంగళవారం కురిసిన బారీ వర్షానికి పిడుగు పడింది. ఇళ్ల మధ్య ఉన్న వేపచెట్టుపై పిడుగు పడడంతో చెట్టు బెరడు లేచిపోయింది. ఇళ్ల ఆవరణలో ఉన్న వారు మెరుపులకు లోపలికి వెళ్లడంతో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు.

లగ్గాంలో ఎద్దు మృతి

దహెగాం, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లగ్గాం గ్రామానికి చెందిన అనాల భీమయ్య వ్యవసాయ ఎద్దు మంగళవారం పిడుగుపాటుకు గురై మృతి చెందినట్లు బాధిత రైతు తెలిపారు. వ్యవసాయ పనులు పూర్తి చేసుకొని ఎద్దులను సాయంత్రం వేళ మేతకు వదిలారు. మేత మేస్తున్న క్రమంలో సాయంత్రం ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో పాటు పిడుగు పడగా మేతకు వెళ్లిన ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరాడు.

పోలీసుల తనిఖీలు

సిర్పూరు(టి), సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఓ హోటల్‌లో సట్టా, మట్కా జూదం ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్సై ఎం కమలాకర్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేశారు. కొందరి సెల్ ఫోన్‌లను పరిశీలించారు. ఎలాంటి ఆధారాలు లభించక పోవటంతో వారికి అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సట్టా, మట్కా ఆడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

సన్నాలకే సై..

జిల్లా వ్యాప్తంగా పెరిగిన వరి సాగు



కౌటాల, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): వానాకాలంలో రైతులు సన్న వరి సాగుకు మొగ్గు చూపుతున్నారు. ప్రభుత్వం క్వింటాలు ధాన్యానికి రూ. 500 బోనస్ అందిస్తుండడంతో రైతులు ఆసక్తి చూపుతున్నారు. అధికారుల అంచనాల ప్రకారం జిల్లాలో 53,512 ఎకరాల్లో అన్నదాతలు సన్న రకం వరి సాగు చేశారు. గతానికి భిన్నంగా రైతులు వరి సాగులో దొడ్డు రకాల వైపు విముఖత చూపుతూ వ్యయ ప్రయాసాల కోర్చి సన్న రకాలకే మొగ్గు చూపుతున్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు భరోసాలో భాగంగా సన్న రకం వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తోంది. ఈ వానాకాలం సీజన్ వరి ధాన్యం కొనుగోలుకు సైతం బోనస్ వర్తించనుండడంతో సన్న రకాల సాగు విస్తీర్ణం పెరిగింది.

మరో వైపు రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో రైతులు సన్నాలకే సై అంటున్నారు. మండలంలో ప్రధానంగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక రకాలైన ఎంటీయూ, జేజేఎల్, హెచ్ఎంటీ, సోనా, తెలంగాణ సోనా తదితర పంటలను సాగు చేస్తున్నారు. పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాల్లోనూ సన్న బియ్యం వండి పెడుతున్న నేపథ్యంలో ఈ సీజన్‌లో సన్న రకాల వరి సాగు పెరగడంతో రాష్ట్రంలో సన్న బియ్యం కొరత తీరనుందని ప్రభుత్వం భావిస్తోంది.



బహిరంగ మార్కెట్‌లో..

ఈ ఏడాది బహిరంగ మార్కెట్‌లో సన్న బియ్యం ధరలు గతేడాదితో పోలిస్తే తగ్గుముఖం పట్టాయి. ధాన్యానికి రూ.2,200 నుంచి రూ. 2500 ధర పలకగా సన్న రకం పాత బియ్యం క్వింటాలుకు రూ.4 నుంచి 5 వేల ధర పలుకుతోంది. కొన్ని దొడ్డు రకాల వడ్లకు మార్కెటింగ్‌లో ఇబ్బందులు తలెత్తడం, సన్న రకాల వడ్లు, బియ్యం విక్రయాలకు ఇబ్బంది ఉండదనే ఆలోచనతో సన్నాల సాగుకు ఆసక్తి చూపిస్తున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏవైనా ఇబ్బందులు ఉన్నా ప్రైవేటు వ్యాపారులకు విక్రయించే అవకాశం ఉంటుందని రైతులు ఆలోచిస్తున్నారు. వడ్లకు మిల్లుల్లో పట్టించి బియ్యం సైతం విక్రయించవచ్చని అభిప్రాయంతో ఉన్నారు. దాదాపు వరి నాట్లు పూర్తయ్యాయి.

ప్రోత్సాహంతో ముందుకు..

ప్రభుత్వ ప్రోత్సాహంతో రైతులు సన్నాల సాగుకు ముందుకు సాగుతున్నారు. వానాకాలం సీజన్‌లో సాధారణంగా సాగు విస్తీర్ణం 40 నుంచి 50 శాతం మధ్య సన్నరకాల వరి చేస్తారు. దొడ్డు వడ్ల వెరైటీలతో పోలిస్తే సన్న రకం వరి సాగుకు పెట్టుబడి అధికమవుతోంది. సన్న రకాలకు తెగుళ్లు, చీడపీడల బాధ ఎక్కువగా ఉంటుంది. నివారణ, నియంత్రణ కోసం పురుగుల మందులు స్ప్రే చేయాల్సి ఉంటుంది. దొడ్డు రకం వరి దిగుబడితో పోలిస్తే సన్న రకాలు తక్కువ దిగుబడినిస్తాయి. అయినప్పటికీ సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ వస్తుండడంతో రైతులు సన్నాల సాగు వైపు అడుగేశారు.

రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టేం దుకు సంబంధితశాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. కలెక్టరేట్‌లో ఎస్పీ కాంతిలాల్ పాటిల్‌తో కలిసి మంగళవారం సంబంధిత అధికారులతో రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, మున్సిపాలిటీ పరిధిలోని రహదారులు, కల్వర్టులు అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలని అన్నారు. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ పట్టణాలలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్పీ కాంతిలాల్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది 19 ప్రమాదాలు జరిగాయని అన్నారు. వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలు కచ్చితంగా పాటించాలని కోరారు. సమావేశంలో పీఆర్‌ఈఈ కృష్ణ, ఆర్అండ్‌బీ డీఈ రాజశేఖర్, డీటీవో రాంచందర్, విద్యుత్‌శాఖ ఎస్ఈ శేషారావు, మున్సిపల్ కమిషనర్ గజానంద్ పాల్గొన్నారు.

● జిల్లాలో ఇసుక లభ్యతపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నివేదిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఆయా శాఖల అధికారులతో సమీక్షించి మాట్లాడారు. జిల్లాలోని నదులు, వాగులు, చెక్‌డ్యాంలు, చెరువులు, ప్రాజెక్టులలో ఉన్న ఇసుక లభ్యతను అంచనా వేయడానికి సంబంధిత శాఖల అధికారులు ఉమ్మడిగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి అంచనాలు రూపొందించి ఈనెల 20లోగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, మైనింగ్ ఏడీ గంగాధర్, ఇరిగేషన్ ఈఈ గుణవంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌రూరల్, (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను మంగళవారం సందర్శించి తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్న బోజనంలో మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తరగతి గదిలో విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి అభ్యసన సామార్థ్యాలను పరిశీలిం చారు. ఆయన వెంట జిల్లా పరీక్షల సహాయ కమిషనర్ ఉదయ్‌బాబు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

నీటి కుంటలో పడి వ్యవసాయ కూలీ మృతి

నెన్నెల, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మారెమ్మవాడకు చెందిన జంబి చీకటయ్య (74) బంజేరుకు వెళ్లే రోడ్డు పక్కన ఉన్న నీటి కుంటలో పడి మృతి చెందినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు సోమవారం ఉదయం పత్తి చేను కావలికి వెళ్లిన చీకటయ్య సాయంత్రం వరకు ఇంటికి రాక పోవడంతో కుటుంబ సభ్యులు అతని జాడ కోసం వెతికారు. రాత్రి సమయంలో రోడ్డుపై టిఫిన్ బాక్సు, గొడ్డలి లభించడంతో ఆ ప్రాంతంలో వెతకడంతో నీటి కుంటలో విగత జీవిగా కనిపించాడు. మృతుడి భార్య పోసక్క ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వివరించారు.

విద్యార్థులు సురక్షితం

హాజీపూర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): దోమల మందు పిచికారితో అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని చందనాపూర్ ఆర్అండ్ఆర్ కాలనీలోని తెలంగాణ రాష్ట్ర అర్బన్ డెవలప్‌మెంట్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు ప్రస్తుతం కోలుకుంటున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత వెల్లడించారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం సోమవారం యుఆర్ఎస్‌లో తరగతి గదుల్లో పిచికారి చేసిన దోమల మందు కారణంగా 6, 7, 8 తరగతులు చదువుతున్న కొంత మంది విద్యార్థులకు అలర్జీ వ చ్చిందన్నారు. వెంటనే సోమవారం రాత్రి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలందించామని, మంగళవారం డిశ్చార్జి చేశారని తెలిపారు. ఒక విద్యార్థికి మాత్రమే కళ్లలో మంటలు ఉన్నాయని ప్రస్తుతం పిల్లలందరి ఆరోగ్యం నిలకడగా ఉందని ఆమె తెలిపారు.

ముగ్గురు నిందితుల రిమాండ్



మాట్లాడుతున్న ఎస్సై గోపతి సురేష్

లక్సెట్టిపేట, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రేమ పేరుతో ఓ యువతిని వేధించినందుకు కేసు నమోదు కావడంతో ఆ కేసును వెనక్కి తీసుకోవాలని సదరు యువతి కుటుంబ సభ్యులపై హత్యాయత్నానికి పాల్పడి చివరికి కటకటాలపాలయ్యారు ముగ్గురు యువకులు. లక్సెట్టిపేట ఎస్సై గోపతి సురేష్ తెలిపిన వివరాల ప్రకారం లక్సెట్టిపేట లోని సత్యసాయి నగర్‌కు చెందిన ఆవునూరి అక్షయ్ కుమార్ తన వాడకు చెందిన ఒక అమ్మాయిని ప్రేమిస్తున్నానంటూ వెంటపడుతూ వేధించేవాడు. వేధింపులు భరించలేక గత ఏడాది యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే తనపై పెట్టిన కేసును వెనక్కి తీసుకోవాలని నిందితుడు బాధి తురా లిని వేధించడంతో యువతి రెండో సారి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మరో కేసు నమోదు అయ్యింది. కేసు రాజీ పడటం లేదని మనసులో పెట్టుకొని బాధితురాలితో పాటు వాళ్ల కుటుంబ సభ్యులను చంపితే కేసు కొట్టుడు పోతుందని భావించారు. ఈ నెల 8వ తేదీన అర్ధరాత్రి వరుసకు సోదరులైన ఆవునూరి సంజయ్‌కుమార్, ఆవునూరి విజయ్‌లకు విషయం చెప్పి ముగ్గురూ కలిసి బైక్‌పై యువతి ఇంట్లో చొరబడ్డారు. వెంట తెచ్చుకున్న కర్రలతో బాధితురాలితో ఆమె తండ్రి లకావత్ రవీందర్‌పై తీవ్రంగా దాడి చేశారు. ఇది గమనించిన బాధితురాలి తల్లి ఇంట్లో నుంచి బయటకు వచ్చి అర వడంతో ఇరుగు పొరుగు వారు రావడం గమనించిన నిందితులు అక్కడి నుంచి పారిపోయారు. ఈ విషయమై బాధితురాలు లక్సెట్టిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చే యగా ఎస్సై కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను కోర్టులో హాజరు పర్చగా లక్సెట్టిపేట న్యాయ స్థానం నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

కానిస్టేబుల్‌పై దాడి ఘటనలో ముగ్గురిపై కేసు

బెల్లంపల్లి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): బూదకలాన్‌లో గణేష్ నిమజ్జన ఉత్సవాల్లో కానిస్టేబుల్‌పై దాడి చేసిన ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు. ఈ నెల 6న బూదకలాన్‌లో గణేష్ నిమజ్జనం ఉత్సవాల్లో ఇరువురు గొడవపడుతున్నారని డయల్ 100కు కాల్ వచ్చింది. దీంతో కానిస్టేబుల్ శివశంకర్ సింగ్‌తో పాటు హోంగార్డు శివలు ఘటన స్థలానికి వెళ్లారు. ఇరువర్గాల వారిని అడ్డుకుంటున్న సమయంలో గణేష్, మహేందర్‌లతో పాటు మరి కొందరు కానిస్టేబుల్, హోంగార్డుపై దాడికి పాల్పడ్డారు.

ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలి

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): సంస్థ అభివృద్ధికి ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలని శ్రీరాంపూర్ ఏరియా జీఎ ఎం శ్రీనివాస్ అన్నారు. ఆర్కే 5 గనిపై అధికారులు, సూపర్‌వైజర్లతో ఆయన మంగళవా రం సమావేశమయ్యారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆర్కే 5 గనికి సంస్థ నిర్ణయించిన 2.7 లక్షల టన్నుల బొగ్గును వెలికితీయాలన్నారు. అన్ని ఏరియాల కంటే అగ్రస్థానంలో నిలవాలని సూచించారు. రక్షణతో కూడిన పనులు చేపట్టాలని, గైర్హాజరు శాతాన్ని తగ్గించాలని, యువ ఉద్యోగులు ప్రతి రోజు విధులకు హాజరయ్యేలా కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ శ్రీధర్, గని మేనేజర్ సుధీర్ కుమార్ ఝా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి

పెంచికల్‌పేట, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎల్కపల్లి గ్రామంలో మంగ ళవారం ఉదయం కుక్కల దాడిల్లో చుక్కల దుప్పి మృతి చెందింది. ఎఫ్ఆర్వో అనిల్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... అటవీ ప్రాంతం నుంచి కుక్కలు చుక్కల దుప్పిని తరుముకుంటూ గ్రామంలోకి వచ్చాయి. కుక్కలు దుప్పిని వెంటపడి కరవడంతో తీవ్రంగా గాయపడింది. దీంతో పశువైద్యాధికారి రాకేష్‌కు సమాచారం అందించారు. ఆయన అక్కడికి చేరుకొని వైద్యం అందిస్తుం డగానే అధిక రక్తస్రావంతో మృతి చెందింది. అనంతరం దుప్పి మృతదేహన్ని గ్రామ సమీపంలో అటవీశాఖ సిబ్బంది దహనం చేసినట్లు తెలిపారు.



మృతి చెందిన చుక్కల దుప్పి

సింగరేణి సమాచారం

స్టడీ టూర్ విజయవంతం

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో కార్మిక సంఘాల ప్రతినిధుల మహానది కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్ స్టడీ టూర్ విజయవంతమైంది. ఈ నెల 8, 9 తేదీల్లో ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కె. రాజ్‌కుమార్, ఉప ప్రధాన కార్యదర్శి ముష్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శులు షేక్ బాజీసైదా, వై. రాంగోపాల్, ఎం. రమేష్‌లు సమలేశ్వరి ఓపెన్‌కాస్టును సందర్శించారు. బొగ్గు అమ్మకం ధర, ఉత్పత్తికి అయ్యే ఖర్చు, బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొనే విధానం, మార్కెటింగ్ అంశాలు, నాణ్యమైన ఉత్పత్తి, మహిళా కార్మికులకు విధుల కేటాయింపు, వారి సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు, మా నవ వనరులు, పనిగంటల వినియోగం, యంత్రాలు, వాటిని ఉపయోగించే సమయాలను అక్కడి అధికారులు, ఉద్యోగులు, యూనియన్ ప్రతినిధుల ద్వారా తెలుసుకున్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధిలో ఆయా అంశాలు ఉపయోగపడుతాయని వారు తెలిపారు.

రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి



మాట్లాడుతున్న జీఎం విజయభాస్కర్‌రెడ్డి

రెబ్బెన, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సింగరేణి ఉద్యోగులు రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ బొగ్గు ఉత్పత్తి సాధనకు కృషి చేయాలని జీఎం విజయ భాస్కర్‌రెడ్డి అన్నారు. ఖైరిగూడ ఉపరితల గని వద్ద మం గళవారం రక్షణ, ప్రథమచికిత్సపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తం గా మొదటి బహుమతి, రక్షణలో గ్రూపు-3లో ప్రథమ బహుమతి రావడం ప్రశంసనీయమన్నారు. ఇందుకు కృషి చేసిన ఉద్యోగులకు జీం అభినందించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు బయ్యా మొగిలి, పీఓ మచ్చగిరి నరేందర్ ప్రాజెక్టు ఇంజనీర్ వీరన్న, మేనేజర్ జె శంకర్, సేఫ్టీ అధికారి గౌతం రాజేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీఎం కార్యాలయాల్లో కాళోజీకి ఘన నివాళి



కాళోజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న మందమర్రి జీఎం

మందమర్రిటౌన్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సింగరేణి జీఎం కార్యాలయాల్లో మంగళవారం కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాలకు అధికారులు, ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మందమర్రి జీఎం కార్యాలయంలో మం దమర్రి జీఎం రాధాక్రిష్ణ కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం, అణచివేత, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన కవి కాళోజీ అని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం విజయ్ ప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ శ్యాం, అధికారుల సంఘం అధ్యక్షులు రవి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్‌శంకర్ పాల్గొన్నారు.

శ్రీరాంపూర్, (ఆంధ్రజ్యోతి): కవి, ఉద్యమకారుడు కాళోజీ నారాయణరావు ప్రజల మనిషి అని శ్రీరాంపూర్ ఏరియా జీఎం శ్రీనివాస్ అన్నారు. జీఎం కార్యాలయంలో కాళోజీ జయంతి సందరర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం సత్యనారాయణ, అధికారుల సంఘం నాయకుడు దేవేందర్‌రెడ్డి, డీజీఎం (పర్సనల్) అని ల్‌కుమార్, డీజీఎం(సివిల్) ఆనంద్ కుమార్, ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మీ, లా అధికారి ప్రబంధిత, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ రాజేష్, అకౌంట్స్ అధికారి నరేష్, పిట్ కార్యదర్శి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): జీఎం కార్యాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఏరియా జీఎం జనరల్ మేనేజర్ ఎం విజయభాస్కర్‌రెడ్డి కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు బయ్య మొగిలి, సీఎంఓఎఐ ఎస్ఓటు జీఎం రాజమల్లు, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్ కుమార్ బెహర, పర్సనల్ డిపార్టుమెంటు హెచ్ఓడీ శ్రీనివాస్ పాల్గొన్నారు.



శ్రీరాంపూర్‌లో నివాళులు అర్పిస్తున్న జీఎం శ్రీనివాస్

హామీలు నెరవేర్చడంలో సంఘాలు విఫలం

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): గత గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ విఫలమయ్యాయని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అన్నారు. ఆర్కే 7, ఎస్ఆర్‌పీ 3 గనులపై నిర్వహించిన గేట్ మీటింగ్‌లలో ఆయన మాట్లాడారు. గత నాలుగైదు ఏళ్లుగా కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలని తమ యూనియన్ ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 11, 12 ఏదీల్లో ప్రతి గని, విభాగాలపై కార్మికుల అభిప్రాయాలు సేకరించనున్నామన్నారు. ఇందులో భాగంగా ఓటింగ్ ఉంటుందని, ప్రతి కార్మికుడు ఇందులో పాల్గొని తమ ఓటు వేయాలని కోరారు. ఈ ప్రక్రియ ద్వారా తా ము గెలిచిన సంఘాలు, సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు కస్తూరి చంద్రశేఖర్, శ్రీపతి బానేష్, మేల్లం శ్రీధర్, వెంగళ శ్రీనివాస్, శైల శ్రీనివాస్ పాల్గొన్నారు.

వృత్తి శిక్షణ కోర్సులతో మహిళలకు ఉపాధి



సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎస్ఓటు జీఎం విజయ్‌ప్రసాద్

మందమర్రిటౌన్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): వృత్తి శిక్షణ కోర్సులతోనే మహిళలకు స్వయం ఉపాధి లభిస్తుందని ఏరియా ఎస్ఓటు జీఎం విజయ్‌ప్రసాద్ తెలిపారు. ఏరియాలోని సీఈఆర్ క్లబ్‌లో 2024-25 ఆర్థిక సంవత్సరం వృత్తి శిక్షణ కోర్సుల్లో శిక్షణ పొందిన మహిళలకు మంగళవారం నిర్వహించిన రాత పరీక్షలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ స్వయం ఉపాధి పొందేందుకు సింగరేణి యాజమాన్యం సామాజిక భద్రతతో ఫ్యాషన్ డి జైనింగ్, మగ్గం వర్కు, అల్లికల లాంటి శిక్షణ ఇస్తుండడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం మూడు నెలల పాటుశిక్షణను ఇచ్చి ఎదిగేలా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించన మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. మహిళలు స్వయం ఉపాధి పొంది కుటుంబాలకు అండగా నిలువాలని సూచించారు. కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, సీనియర్ పీవో శంకర్, రీజనల్ ఆఫీసర్ అనసూయ, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ హైదరాబాద్ శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

15 శాతం లాభాల వాటా ఇవ్వాలి

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు 15శాతం లాభాల వాటా ఇవ్వాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి. బ్రహ్మానందం డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్‌లోని యూనియన్ కార్యాలయం వద్ద ఆయన మాట్లాడారు. పర్మనెంట్ కార్మికులకంటే కాంట్రాక్ట్ కార్మికులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని, వారితో సమానంగా పనులు చేస్తున్నారన్నారు. కానీ కాంట్రాక్టు కార్మికులకు తక్కువ వేతనాలు అందుతున్నాయన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ వల్ల సంస్థకు లాభాలు వస్తున్నాయని, గత ఏడాది కేవలం 5 వేల రూపాయలు మాత్రమే ఇచ్చారన్నారు. యాజమాన్యం వెంటనే స్పందించి ఈ సారి వచ్చిన లాభాల నుంచి 15 శాతం వాటా కాంట్రాక్ట్ కార్మికులకు ఇవ్వాలని కోరారు. వాటా సాధనలో భాగంగా ఈ నెల 11వ తేదీన కొత్తగూడెంలోని ప్రధాన కార్యాలయాన్ని ముట్టడించనున్నామని, సింగరేణి వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎర్రగుంట చెరువు కబ్జాదారులపై చర్యలు తప్పవు



ఎర్రగుంట చెరువులో పరిశీలిస్తున్న తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది

బెల్లంపల్లి, సెప్టెంబరు9 (ఆంధ్రజ్యోతి): ఎర్రగుంట చెరువును కబ్జా చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తప్పవని తహసీల్దార్ క్రిష్ణ అన్నారు. మంగళవారం కన్నాల గ్రామ పంచాయతీ పరిధిలో గల ఎర్రగుంట చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఎఫ్‌టీఎల్ బఫర్‌జోన్‌లు కలిసి 14 ఎకరాల్లో ఎర్రగుంట చెరువు విస్తరించి ఉందని అని అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెరువు భూమిలో వేసిన పెన్సింగ్ పోల్లను తొలగిస్తామన్నారు. ఆక్రమణలను తొలగించి జిల్లా కలెక్టర్‌కు నివేదికలు అందజేస్తామని తెలిపారు. ఆయనతో పాటు ఇరిగేషన్ డీఈ, ఆర్ఐ రైతు కార్మిక సం ఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమించిన ముగ్గురి బైండోవర్

దండేపల్లి సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూమిని ఆక్రమించిన ముగ్గురు వ్యక్తులను తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం బైండోవర్ చేసినట్లు ఎస్సై తహసీనోద్దీన్ తెలిపారు. రెబ్బనపల్లి శివారులో ఉన్న 1 ఎకరం ప్రభుత్వ భూమిలోకి ముగ్గురు వ్యక్తులు ప్రవేశించి ఆక్రమించుకున్నట్లు తహసీల్దార్, ఆర్ఐ, మండల సర్వేయర్‌లు ధ్రువీకరించిన నేపథ్యంలో ఆ ముగ్గురిని అరెస్టు చేసి వారిని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేశారు. రెబ్బనపల్లి శివారు సర్వే నెంబర్ 444 లో ప్రభుత్వ భూమిని ఆక్రమించిన ధమ్మ సునిల్, మస్నె రవి, బండ ప్రసాద్‌లను బైండోవర్ చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

గోదావరిలో దూకి వివాహిత ఆత్మహత్య



శృతి(ఫైల్)

దండేపల్లి సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కోమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలం తలండి గ్రామానికి చెందిన పోలోజు శృతి (42) అనే వివాహిత దండేపల్లి మండలం గూడెం గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై తహసీనోద్దీన్ తెలిపారు. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం శృతి కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతోంది. ఎన్ని ఆసుపత్రులు తిరిగిన ఆరోగ్యం కుదుటపడలేదు. దీంతో మంగళవారం ఇంటి నుంచి బయటికి వెళ్లి వస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి వెళ్లింది. ఇంట్లోంచి వెళ్లిన ఆమె సాయంత్రం దండేపల్లి మండలంలోని గూడెం గోదావరి నదిలో దూకింది. అక్కడున్న వారు చూసి పోలీసులకు సమాచారం అందించారు. పోలీ సులు అక్కడి చేరుకుని మృత్సకారులచే గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి వరకు ఆమె మృతదేహం లభ్యం కాలేదు. ఆమె మానసిక స్థితి బాగాలేకపోవడంతో ఆమె ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబీకులు తెలిపారు. మృతురాలి భర్త వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

ఉచిత వైద్య శిబిరం

లక్షెట్టిపేట, సెప్టెంబరు, 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని గిరిజన గ్రామమైన కొలాంగూడాలో మంగళవారం వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈశిభిరంలో గూడెంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసారు. ఈసందర్భంగా పీహెచ్‌సి సూపరిండెంట్ డాక్టర్ సతీష్ మాట్లాడుతూ సీజనల్ వ్యాదులు ప్రభలకుండా ముందస్తు చర్యలో భాగంగా గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తామన్నారు. అంతే కాకుండా మారుమూల గ్రామాల్లో గర్బిణులకు ఆరోగ్యశాఖ ఆద్వర్యంలో ఇచ్చే వ్యాగ్సిన్లపై క్లుప్తంగా వివరించారు. అనంతరం వ్యాదులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఈవైద్య శిబిరంలో ఎంఎల్‌హెచ్‌పీ సుమలత, ఎఎన్ఎం మంకుబాయి, పంచాయితీ సెక్రటరీ హరికృష్ణ, హెల్త్ అసిస్టెంట్లు వేణు, గఫూర్, ఇసాక్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

చెన్నూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్‌వెంకటస్వామి పేర్కొన్నారు. టామ్‌కామ్ సంస్థ ద్వారా ప్రత్యేక శిక్షణ పొందిన 18 మంది యువతను జర్మనీ పంపిస్తున్న సందర్భంగా మంగళవారం హైద్రాబాద్‌లో సర్టిఫికెట్లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ టెన్త్, ఇంటర్ చదివిన విద్యార్థులకు కూడా శిక్షణ ఇచ్చి విదేశాల్లో ఉద్యోగాలు కల్పించడానికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా వేలాది మందియువత భవిష్యత్తులో వెలుగులు నింపడమే తమ సంకల్పమన్నారు. స్కాలర్‌షిప్ ద్వారా జర్మని వెళ్తున్న విద్యార్థులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా ఫెయిల్డ్ ప్రాజెక్టు అని తెలిపారు. ఇరిగేషన్ ప్రాజెక్టులపై కేటీఆర్‌కు అసలు అవగాహన లేదని, ఎప్పుడు ఫారెన్ మ్యాన్‌లా మట్లాడుతారని తెలిపారు. పాత ప్రాజెక్టుల ద్వారానే హైద్రాబాద్‌కు నీళ్లు వస్తున్నాయని మంత్రిస్పష్టం చేశారు.

ఆధునిక సాగు వైపు అడుగులు



- వ్యవసాయ యాంత్రీకరణకు సర్కారు ప్రోత్సాహం
- రైతులకు రాయితీపై యంత్రాలు, పరికరాలు
- జిల్లాకు రూ. 99 లక్షలు కేటాయింపు
- దరఖాస్తులకు ఈ నెల 15 ఆఖరి గడువు

నెన్నెల, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి):ఎనిమిదేళ్లుగా నిలిచిపోయిన వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని ప్రభుత్వం పునరుద్ధరించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చరల్ మెకనైజేషన్ (స్మామ్) పథకాన్ని నూతనంగా ప్రవేశ పెట్టాయి. ఇందులో భాగంగా రైతులకు సాగుకు అవసరమైన ఆధునిక యంత్రాలు, పరికరాలను 40 నుంచి 50 శాతం రాయితీపై అందించేందుకు జిల్లాకు రూ. 99 లక్షల నిధులను ప్రభుత్వం కేటాయించింది. సాగు ఉపకరణలు అవసరమైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఈ నెల 15 లోగా దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు కోరారు. సొంత భూమి కలిగి ఉన్న సన్న, చిన్నకారు రైతు లు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.



లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి కావాల్సిన పరికరాలను సబ్సిడీపై అందజేస్తారు. నిలిచిపోయిన స్కీంను ప్రభుత్వం పునఃప్రారంభించడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

అందజేసే ఉపకరణలు ఇవే..

వ్యవసాయ పనుల్లో రైతులు ఉపయోగించే వివిధ రకాల యంత్రాలు, పరికరాలను సబ్సిడీపై అందివ్వనున్నారు. బ్యాటరీ స్ప్రేయర్లు, మ్యాను వల్ ఫుట్ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, రోటో వేటర్లు, సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్ (విత్తనాలు, ఎరువులు వేసే యంత్రం), డిస్క్ హ్యారో, కల్టివే టర్, ఎంబీ ఫ్లౌవ్ (రెక్క నాగలి), కేజ్ వీల్స్, రోటో పడ్లర్, నాన్ పీటీవో బండ్ ఫార్మర్, పీటీవో బండ్ ఫార్మర్ (బోదెల తయారీ యంత్రం), పవర్ వీడర్ (కలుపు యంత్రం), బుష్ కట్టర్, పవర్ టిల్లర్లు, మొక్క జొన్న నూర్పిడి యంత్రం, గడ్డి కట్టలు కట్టే యంత్రం లాంటి ఆధునిక వ్యవసాయ పనిముట్లను 40 నుంచి 50 శాతం రాయితీపై రైతులకు అందివ్వనున్నారు.

పారదర్శకంగా ఎంపిక

గతంలో వ్యవసాయ యంత్రీకరణ పథకం అమలులో ఉన్నప్పటికి వ్యవసాయ పనిముట్ల కంటే ట్రాక్టర్లకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. అప్పట్లో ప్రజాప్రతినిధులు సిఫారసు చేసిన వారికే ట్రాక్టర్లు ఇచ్చారనే ఆరోపణలు వచ్చాయి. లీడర్లే లబ్దిపొందడం పట్ల రైతుల్లో ప్రభుత్వ తీరుపట్ల వ్యతిరేకత పెరిగింది. రైతుబంధు అందజేస్తుండటంతో అప్పటి ప్రభుత్వం 2018 నుంచి సబ్సిడీ యత్రాలు అందజేయడాన్ని పూర్తిగా నిలిపివేసింది. రైతుల అవసరాలను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిపోయిన పథకాన్ని ప్రారంభించి, నిధులు కేటాయించింది. అవకతవకలకు తావు లేకుండా లబ్ధిదారుల ఎంపిక చేసేలా గైడ్‌లైన్స్ రూపొందించారు. లక్ష రూపా యల లోపు విలువైన పరికరమైతే మండల వ్యవసాయ అధికారి కన్వీనర్‌గా ఉన్న కమిటీ, రూ. లక్షకు పైనవిలువైన యూనిట్ అయితే జిల్లా కమిటీ లబ్ధిదారులను ఎంపిక చేస్తుంది.

రైతులకు లబ్ది
సురేఖ, ఇన్‌చార్జి జిల్లా వ్యవసాయ అధికారి



ప్రస్తుత కాలంలో వ్యవసాయ యాంత్రీకరణ ఎంతో అవసరం. రైతుల అవసరాన్ని గుర్తించిన ప్రభుత్వం సబ్‌మిషన్ ఆఫ్ ఫామ్ మెకనైజేషన్ (స్మామ్) పథకం అమలు చేస్తోంది. జిల్లాకు రూ. 99 లక్షలు కేటాయించారు. వ్యవసాయ యంత్రీకరణతో చిన్న కారు, సన్నకారు రైతులకు లబ్ధి చేకూరుతుంది. అవసరమైన యంత్రాలు, పరికరాల కోసం రైతులు ఈ నెల 15 లోగా ఏ ఈవోలకు దరఖాస్తు చేసుకోవాలి. సొంత ట్రాక్టర్ కలిగి ఉన్న వారే ట్రాక్టర్ అనుబంధ పనిముట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి. పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసి యంత్రాలు, పరికరాలు అందజేస్తాం.

విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

కాసిపేట, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని ఎంఈవో వెంకటేశ్వర స్వామి అన్నారు. మంగళవారం వెంకటాపూర్‌లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులను అందించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. క్రీడలతో మానసిక ఆరోగ్యం, క్రమ శిక్షణ అలవడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం సుధాకర్‌నాయక్, కమిటీ చైర్మన్ సత్యవతి, ప్రధానోపాధ్యాయుడు ప్రకాష్‌నాయక్, సీఆర్‌టీ తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

చదువుతోనే విద్యార్థుల భవిష్యత్తు

కోటపల్లి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : చదువు ప్రాధాన్యతను ప్రతీ ఒక్కరు గుర్తించాలని, చదువుతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని దేవులవాడ ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు అన్నారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ సంబరాలను పురస్కరించుకుని మంగళవారం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చదువు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు సైతం అక్షరాస్యులు కావాలని, 21వ శతాబ్దపు ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా దేశం వేగంగా అభివృద్ధి సాధించాలంటే ప్రతీ ఒక్కరు చదవాలని ఆయన కోరారు. చదువుతోనే బతుకు మారుతుందని ర్యాలీలో విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



11కేటీపీఎల్09 దేవులవాడలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు,విద్యార్థులు

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

తాండూర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలో మండలంలోని అచ్చలాపూర్ ప్రభుత్వ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సాంబమూర్తి ఎన్నిక కాగా ఆయనను మంగళవారం పాఠశాలలో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఎంఈవో మల్లేశం, హెచ్ఎం ఉమాదేవి, ఉపాధ్యాయులు రాజేశ్వర్‌రావు, సుధాకర్, శ్రీనివాస్‌గౌడ్, హరి ప్రసాద్, భాస్కర్, అంజిరెడ్డి, శ్రీనివాస్, సురేందర్, రమాదేవి, శ్రీనివాస్, ఏపీపీసీ చైర్మన్ చిలకమ్మ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దండేపల్లి: మండలం తాళ్లపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు పొలంపల్లి రామరాజును మంగళవారం కాంగ్రెస్ నాయకులు కంది సతీష్, పుట్టపాక తిరుపతి సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు లచ్చుప టేల్, కాంతరావు, మాజీ ఉప సర్పంచు రాజయ్య, నాయకులు కిషన్, శ్రీనివాస్, రాజేందర్, రమేష్, భాస్కర్, దేవయ్య, తాజీం, సల్మాబాయ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కాసిపేట : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన పుష్పలతను మంగళవారం ముత్యంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఎంఈవో వెంకటేశ్వరస్వామి, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు బండ శాంకరి, గోపాల్‌రావు, జ్యోతి, మాదవీలత, తిరుపతి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై వ్యవసాయ పనిముట్లు

చెన్నూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : రైతులకు 40 శాతం రాయితీతో వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని ఏఈవో సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాటరీ పంపులు 286, రోటవేటర్‌లు 51, పవర్ విడర్ 1, ఎడ్ల నాగలి 1, బ్రష్ కట్టర్ 3, పవర్ టిల్లర్లు 3 అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు ఈ నెల 13లోగా దరఖా స్తులు చేసుకోవాలన్నారు.

13న జాతీయ లోక్ అదాలత్

తాండూర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) :ఈ నెల 13న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తాండూర్ ఎస్ఐ కిరణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మరింత సమాచారం కోసం తాండూర్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

రేపు మినీ జాబ్ మేళా

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని నిరుద్యోగులకు ఈ నెల 11న జిల్లా కేంద్రంలోని మిమ్స్ డిగ్రీ కళాశాలలో మిని జాబ్ మేళా నిర్వహిస్తున్నామని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ ఒక ప్రటకనలో తెలిపారు. హైద్రాబాద్ హెటిరో కంపెనీలో ఉద్యోగా లు ఉన్నాయన్నారు. వివరాలకు 9059888389, 7702284181లో సంప్రదించాలన్నారు.

జలం కాదు...గరళం

(5వ పేజీ తరువాయి)

దశకు చేరుకున్నా మున్సిపల్ కార్పొరేషన్ ఇప్పటి వరకు క్లోరినేషన్ చేసిన పాపాన పోలేదు. కనీసం ఓవర్ హెడ్ ట్యాంకుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లిన దాఖలాలు కూడా లేవు. దీంతో తాగునీరు అపరిశుభ్రంగా ఉండటంతోపాటు తోక పురుగులు దర్శనమిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. వారం పది రోజులుగా ఇదిలా ఉండగా ఓవర్ హెడ్ ట్యాంకులను సైతం ఎప్పటిక ప్పుడు శుభ్రం చేస్తూ ఉండాలి. ఆ ప్రక్రియ కూడా సక్ర మంగా చేపట్టడంలేదని తెలుస్తోంది. కార్పొరేషన్‌లో పాలక వర్గాలు లేకపోవడంతో ప్రజల సమస్యలపై సంబంధిత అధికారులు పెద్దగా స్పందించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. నేరుగా సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం ఉండటం లేదని ప్రజలు వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇంటిల్లిపాది టైఫాయిడ్, వైరల్ జ్వరాలతో బాధపడుతున్నట్లు పలువురు తెలిపారు.

మినరల్ వాటర్ వైపు పరుగులు....

నల్లాల ద్వారా సరఫరా అయ్యే నీటిని వినియోగించేందుకు ఇష్టపడని ప్రజలు మినరల్ వాటర్ ప్లాంట్ల వైపు పరుగులు తీస్తున్నారు. రూ. 20లు వెచ్చించి ప్రతీ రోజూ ఒక మినరల్ వాటర్ క్యాన్ కొనుగోలు చేస్తున్నా మని వారు చెబుతున్నారు. మున్సిపల్ కార్పొరేషన్‌కు నెలవారీ బిల్లు రూ. 150 చెల్లిస్తుండగా, మినరల్ వాటర్ బిల్లు అదనంగా భరించాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు. రోజుల తరబడి నల్లాల నుంచి మురికి నీరు వస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇదిలా ఉండగా ప్రజల అవసరాన్ని ఆసరాగా మలుచుకుంటున్న మినరల్ వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు అడ్డగోలుగా వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మురికి నీటి కారణంగా కార్పొరేషన్ పరిధిలోని వాటర్ ప్లాంటులన్నీ ప్రజలతో కిటకిటలాడుతున్నాయి.

పట్టుబట్టింది..ర్యాంకు కొట్టింది..

పీజీసెట్‌లో 8వ ర్యాంకు సాధించిన గ్రామీణ యువతి



రాజేశ్వరి (ఫైల్)

కోటపల్లి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : లక్షల రూపాయలు పోసి చదువు కొనలేదు.. పట్టణాల్లోని ప్రైవేటు సెంటర్లలోకోచింగ్ తీసుకోలేదు.. ఉన్న దంతా ఆత్మవిశ్వాసం..పట్టుదలే.. ఆ పట్టుదలే నేడు రాష్ట్ర స్థాయిలో ర్యాంకు కొట్టేలా చేసింది. కోటపల్లి మండలం రొయ్యలపల్లి గ్రామానికి చెందిన ఆకుల రాజం-లక్ష్మీ దంపతులకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. వీరిది నిరుపేద కుటుంబం. వీరిలో చిన్న కూతురైన ఆకుల రాజేశ్వరి చిన్నప్పటి నుంచే చదువులో ముందుండేది. ప్రాథమిక విద్యను సొంత ఊరిలోని ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఈమె పదవ తరగతి భీమారం కేజీబీవీలో, ఇంటర్ చెన్నూరు కేజీబీవీలో పూర్తి చేసింది. అప్పటి వరకు తెలుగు మాధ్యమంలో చదివిన రాజేశ్వరి డిగ్రీ మాత్రం ఆంగ్ల మాధ్యమంలో ఉట్నూరులోని గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలలో బీఎస్సీ సైన్స్‌పూర్తి చేసింది. డిగ్రీ పూర్తి కాగానే ఉస్మానియా యూనివర్శిటీ విడుదల చేసిన పీజీ సెట్, కెమి స్ట్రీ సబ్జెక్టుకు దరఖాస్తు చేసి పట్టుదలతో చదివింది. పరీక్షకు సిద్ధమై పరీక్ష రాయగా సోమవారం విడుదలైన ఫలితాల్లో రాజేశ్వరి 46 మార్కులు సాధించి ఉస్మానియా యూనివర్శిటీ పీజీసెట్ కెమిస్ట్రీ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 8వ ర్యాంకు సాధించింది. దీంతో ఉస్మానియా యూనివర్శిటీలోని క్యాంపస్‌లోనే ఆమెకు సీటు లభించనుంది. గ్రామస్థులతో పాటు పలువురు అభినందించారు. తమ లెక్చరర్ గంగామణి ప్రోత్సాహం, సూచనలతోనే ఈ ర్యాంకు సాధించానని, భవిష్యత్‌లో లెక్చరర్‌రై పిల్లలకు పాఠాలు బోధించడమే తన లక్ష్యమని రాజేశ్వరి పేర్కొంది.

కాళోజీ ఆశయ సాధనకు కృషి చేయాలి



బెల్లంపల్లిలో కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఉపాధ్యాయులు



మంచిర్యాలలో నివాళులు అర్పిస్తున్న కమిషనర్ సంపత్



దండేపల్లిలో కళోజి చిత్రపటానికి పూలమాల వేస్తున్న హెచ్‌ఎం

బెల్లంపల్లి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల (సీఓఈ)లో కాళోజీ నారాయణ రావుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులు అర్పించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేశారు. అలాగే పాఠశాలలోని విద్యార్థులు వ్యాసచరన పోటీలు, ఉపన్యాస పోటీలు, పట్టణం కవిత్వ గానం వంటి పరీక్షలు నిర్వహించారు. పోటీలో గెలిచిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయసాగర్, ఉపాధ్యాయులు విజయ కుమార్, చంద్రశేఖర్, మహేశ్‌లు పాల్గొన్నారు.

భీమిని: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కాళోజి నారాయణరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ బికర్ణ దాస్, డీటీ గోవర్ధన్, సీనియర్ అసిస్టెంట్ దాగం కొండయ్య, ఆర్ఐ వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

జైపూర్ : ఎస్టీపీపీలో కాళోజీ నారాయణరావు జయంతిని ఎస్టీపీపీ ఈడీ చిరంజీవి, జీఎం శ్రీనివాసులు ఘనంగా నిర్వహించారు. నారాయణరావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ జోగు పర్వయ్య, సీఎంఓఏఐ బ్రాంచ్ సెక్రటరీ సంతోష్‌కుమార్, ఏజీఎం మదన్‌మోహన్, శ్రీనివాస్, అజాజు ల్లాఖాన్, డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు పాల్గొన్నారు.

మంచిర్యాలక్రైం: మంచిర్యాల నగరపాలక సంస్థ కార్పొరేషన్ కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి పూల మాలలు వేసి కమిషనర్ సంపత్ నివాళులు అర్పించారు. సానిటరి ఇన్స్‌పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

కోటపల్లి : మండల కేంద్రంలోని పీఎంశ్రీ మోడల్ స్కూల్, కళాశాలలో మంగళవారం కాళోజీ చిత్ర పటానికి ప్రిన్సిపల్ రాజశేఖర్‌తో పాటు ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కన్నెపల్లి: కన్నెపల్లిలోని ఎంపీడీవో కార్యాయలంలో కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏపీవో శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దండేపల్లి: మండలంలోని పలు పాఠశాలలోని మంగళవారం కాళోజీ నారాయణ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళుర్పించారు. అనంతరం తెలుగు భాష ఉపాధ్యాయులను శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాసిపేట: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణసింగ్ కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో షేక్‌సఫ్దర్ ఆలీ, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, జూనియర్ అసిస్టెంట్ తిరుపతి, ఏపీవో నవీన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజేశ్వర్ కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదర్శ పాఠశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ కాళోజీ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేట: లక్షెట్టిపేట అక్షర కళావేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని గుడ్‌షెఫర్డ్ పాఠశాలలో కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు మంగళవారం కవులు ఘనంగా నిర్వహించారు. సంస్థ అద్యక్షుడు నూటెంకి రవీంద్ర, కవులు కందుల తిరుపతి, రాజేశ్వర్‌రావు, ముత్యం మల్లేషం, వేముల వినోద్‌కుమార్, పురం సుదాంశ్‌తో పాటు పాఠశాల ప్రదానోపాద్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైలు పునరుద్ధరణ

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కరోనాకు పూర్వం బెల్లంపల్లి రైల్వే స్టేషన్‌లో ఎగువ మార్గంలో నిలిచిన 22669 ఎర్నాకులం నుంచి పాట్నాకువెళ్లే వీక్లి ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 13 నుంచి పునరుద్ధరించి రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు రైలును సద్వినియోగంచేసుకోవాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

కన్నెపల్లి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కన్నెపల్లి వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్‌లను మంగళవారం పట్టుకున్నట్లు కన్నెపల్లి ఎస్ఐ భాస్కర్‌రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం అక్రమంగా వాగు నుంచి ఇసుక తరలిస్తున్నారనే సమాచారం మేరకు దాడి చేసి దాంపూర్ శివారులో మూడు ఇసుక ట్రాక్టర్‌లను పట్టుకున్నామన్నారు. పట్టుకున్న ట్రాక్టర్‌లను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశామన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నెన్నెల, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) బెల్లంపల్లి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ సబ్ స్టేషన్‌లో మెయింటనెన్స్ పనులు చేపడుతుండటంతో బుధవారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని డివిజనల్ ఇంజనీర్ రాజన్న తెలిపారు. 33 కేవీ కన్నెపల్లి ఫీడర్ ద్వారా సరఫరా చేసే భీమిని, కన్నెపల్లి, జన్కపూర్, నాయకంపేట, నెన్నెల, లక్ష్మీపూర్ 33-11 కేవీ సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

తెలంగాణలో టీడీపీకి పూర్వవైభవం ఖాయం

పార్టీలోకి చేరిన వారికి సముచిత స్థానం



పార్టీలోకి చేరినవారికి కండువా కప్పుతున్న టీడీపీ పట్టణ అధ్యక్షుడు


మందమర్రిటౌన్, సెప్టెంబరు9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో టీడీపీకి పూర్వవైభవం ఖాయమని మంచిర్యాల జిల్లాలో పార్టీకి పెద్ద ఎత్తున ఆదరణ పెరుగుతుందని టీడీపీ పట్టణ అధ్యక్షుడు వాసాల సంపత్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన మహిళలు టీడీపీ పార్టీలో చేరారు. వీరందరికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరణంగా ఆహ్వానించారు. పార్టీలోకి చేరినవారం దరికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానలపై ప్రజా సమస్యల సాధనకు పార్టీ రాజీలేని పోరాటాలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కా రం రాజు, గౌరవ అధ్యక్షురాలు ఆర్కే జయ, సామ, నగేశ్, పారుపల్లి శ్రీను సత్యనారాయణ, లక్ష్మణ్, సామ కవిత, జ్యోతి పాల్గొన్నారు.

పోస్టర్ల విడుదల

చెన్నూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : లయన్స్‌క్లబ్ ఆఫ్ చెన్నూరు ఆధ్వర్యంలో మండలంలోని అంగ్రాజ్‌పల్లి గ్రామంలోని పీహెచ్‌సీలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం పోస్టర్లను పీహెచ్‌సీ వైద్యుడు కృష్ణతేజ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు జాడి తిరుపతి, కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి సాగర్, వెంకటేశ్వర్, సదానందం, మల్లికార్జున్‌రెడ్డి, నాగరాజు, సత్యనారాయణ, ప్రతాప్‌సింగ్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



మంచిర్యాల
జిల్లా వార్తలు

5

బుధవారం 10 సెప్టెంబరు 2025

తెలంగాణ ఉద్యమ ప్రతిధ్వని కాళోజీ



కాళోజీ చిత్రపటం వద్ద నివాళుల ర్పిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమప్రతి ధ్వనికాళోజీ నారాయణరావు అని కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. మంగళవారం కలెక రేట్ కార్యాలయంలో నిర్వహించిన కాళోజీ నారాయణరావు జయంతి వేడుకల్లో పాల్గొని కాళోజీ చిత్రపటానికి పూలమాలలువేసి ని వాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ వైతాళికుడిగా జీవి తాన్ని అంకితంచేసిన మహనీయుడని కాళో జీ అని తెలిపారు. తెలంగాణస్వరాష్ట్ర ఉద్య మమే ఊపిరిగా జీవిం చారన్నారు. ఆయన జయంతిని తెలంగాణ భాషాది నోత్సవంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పురుషోత్తం, రాజేశ్వర్ పాల్గొన్నారు.

నేడు సంకట హర చతుర్థి

నస్పూర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నస్పూర్ పట్టణం హౌసింగ్‌బోర్డు కాలనీలో ని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో ఈ నెల 10న బుధవారం సంకటహరచతుర్థిని పుర ష్కరించుకుని స్వామి వారికి మహా పంచ ఫలాభిషేకం నిర్వహిస్తున్నట్లు ఆలయ క మిటీ చైర్మన్ రఘుపతిరావు, ప్రధానార్చ కులు వంశీకృష్ణశర్మ ఒకప్రకటనలో తెలిపా రు. పూజ కార్యక్రమం అనంతరం గణపతి నవరాత్రుల సందర్భంగా గణపయ్య చేతి లో పూజలందుకున్న లడ్డూను వేలం వేయ కుండా భక్తులకు ప్రసాదంగా అందిస్తామ న్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వా మి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలను స్వీక రించాలని కోరారు.

మామిడి రైతులు అంతర పంటలపై దృష్టి సారించాలి

మందమర్రిరూరల్, సెప్టెంబరు9 (ఆంధ్ర జ్యోతి) : మండలంలోని మామిడి రైతులు అంతర పంటలపై దృష్టి సారించాలని ఏఈ వో ముత్యం తిరుపతి పేర్కొన్నారు. మం గళవారం మండలంలోని మామిడిగట్టు గ్రా మంలో అంతరపంటలపై మామిడి తోటల రైతులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ మామిడిగట్టులో సుమారు 550ఎకరాల్లో మామిడి సాగు చేస్తున్నారని తెలిపారు. గత రెండు, మూడు సంవత్స రా లుగా మామిడిరైతులు నష్టపోతున్నారన్నా రు. మామిడి తోటలో అంతర పంటగా కం దులు, పత్తి, పప్పుధాన్యాల పంటలను సా గు చేసుకుంటే లాభాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పని దినాలు కల్పించాలి

జన్నారం, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కేంద్రంలోని బీజేపీ ఉపాధిహామీ పథకానికి నిధుల కోత విధించడంతో పాటు వంద రోజులు పనిచేసిన కూలీలకు డబ్బులు జమ చేయకపోవడం సరికాదని సీపీఎం పార్టీ జి ల్లా కార్యదర్శి అశోక్ అన్నారు. మండలం లో రైతులతో వారు మాట్లాడుతూ అమెరికా అ ధ్యక్షుడు ట్రంప్‌కు బయపడి అమెరికా నుం చి పత్తి, పాలు, చికెన్, సోయాబీన్ పంట లపై జీరో సుంకాలు వేయడంతో రాబోయే రోజుల్లో మార్కెట్‌లోకి పోటీ పెరు గుతుంద ని ఇక్కడ పండే పంటలకు కొనే వారు ఉం డరని అన్నారు. బీజేపీ ప్రభు త్వం ప్రజావి ధానాలకు వ్యతిరేకంగా పని చేస్తుందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో నా య కులు బుచ్చన్న, రాజన్న, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

కోర్టుకు హాజరైన ఎంపీవో, కార్యదర్శి

కాసిపేట, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఈనెల 5న కుక్కలదాడిలో గాయపడిన ఆ రేళ్ల చిన్నారి అక్షిత ఘటనను బెల్లంపల్లి సి విల్‌కోర్టు సుమోటోగా తీసుకుని కలెక్టర్‌తో పాటు కాసిపేట ఎంపీవో సప్దర్‌అలీ, ము త్యంపల్లి పంచాయతీ కార్యదర్శి మేమున పై కేసు నమోదు చేసింది. దీంతో మంగళవా రం ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి బెల్లం పల్లికోర్టుకు హాజరయ్యారు. జూనియర్ సివి ల్ జడ్జి ముకేష్ ఈ కేసును ఈనెల 12కు వాయిదా వేస్తున్నట్లు తెలిపారు.

జలం కాదు.. గరళం



నల్లాల నుంచి వస్తున్న మురికి నీరు



మినరల్ వాటర్ ప్లాంటు వద్ద క్యూలో నిల్చున్న ప్రజలు (ఫైల్)

- మున్సిపల్ నల్లాల ద్వారా వస్తున్న బురద నీరు
- శుద్ధి చేయకుండానే పైపులైన్ల ద్వారా సరఫరా
- నీటిని వినియోగించేందుకు ప్రజల విముఖత
- మినరల్ వాటర్ వైపు పరుగులు
- క్లోరినేషన్ చేయడంలోనూ నిర్లక్ష్యం
- టైఫాయిడ్, వైరల్ జ్వరాల బారిన ప్రజలు

మంచిర్యాల, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మంచిర్యా ల జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా నల్లాల నుంచి సరఫరా అవుతున్న రక్షిత మంచినీరు బురదమయంగా ఉండటంతో ప్రజలు వినియోగించేం దుకు జంకుతున్నారు. నల్లాల నుంచి వస్తున్న నీటిని జలం కంటే గరళంగా పేర్కొంటున్నారు. నగర ప్రజలు నీరు మురికిగా ఉండటంతోపాటు దుర్వాసన వస్తుండ టంతో మంచి నీటి కోసం మినరల్ వాటర్ ప్లాంట్‌ల వై పు పరుగులు పెడుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గోదావరి నీరు పూర్తిగా మురికిమ యంగా తయారైంది. దీంతో కార్పొరేషన్‌కు సరఫరా అయ్యే మంచినీరు కలుషితమతోంది. సాధారణంగా కా ర్పొరేషన్ పరిధిలోని గుడిపేటలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు నీటిని సమీపంలో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ ప్లాంటులో శుద్ధిచేసి నగర ప్రజలకు తాగునీరుగా అం దిస్తారు. అయితే మిషన్ భగీరథ వద్ద ఉన్న ఫిల్టర్ బెడ్ లో నీటిశుద్ధి ప్రక్రియ సక్రమంగా జరుగక నేరుగా ప్రా జెక్టు నీరే ట్యాంకుల ద్వారా నల్లాలకు సరఫరా అవుతు న్నట్లు ప్రజలు భావిస్తున్నారు. వర్షాకాలం కావడంతో ఒక వైపు సీజనల్ వ్యాధులతో సతమతవుతున్న ప్రజ లు మురికితోకూడిన తాగునీటి కారణంగా అనారోగ్యాల బారిన పడుతున్నారు.

నీటి శుద్ధికి మంగళం...

ఎల్లంపల్లి ప్రాజెక్టు శుద్ధి చేసిన తర్వాతనే నగరం లోని వివిధ ఏరియాలలో ఉన్న రిజర్వాయర్లకు సరఫరా చేయాల్సి ఉంటుంది. అయితే పంప్‌హౌజ్‌లోకి చేరిన నీటిని ఎలాంటి శుద్ధి చేయకుండానే నేరుగా ట్యాంకు ల్లోకి సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం కార్పొరేషన్ ద్వారా సరఫరా అవుతున్న నీరు తాగేందుకు కాదుకదా, కనీసం వంట చేయడానికి కూ డా పనికి రాకుండా పోతుందని ప్రజలు వాపోతు న్నా రు. బిందెల్లో పట్టిన నీరు మురికిగా వస్తుండటంతో వృ ధాగా పారబోస్తున్నట్లు ప్రజలు చెబుతున్నారు. అసలే అరకొరగా సరఫరా అవుతున్న మంచినీరు ఇలా మురికి గా ఉండటంతో తాగునీటి కోసం ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.

జాడలేని క్లోరినేషన్...

మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా ప్రజలకు సరఫరా అ వుతున్న నీటిని క్రమంగా తప్పకుండా క్లోరినేషన్ చేయా ల్సి ఉంటుంది. ముఖ్యంగా వర్షాకాలంలో ఈ ప్రక్రియ తరుచుగా చేపట్టాలి. అయితే వర్షాకాలం ప్రారంభమై ముగింపు..

(తరువాయి 7లో)

వ్యాధుల బారిన పడుతున్నాం....



నల్లాల నుంచి వస్తున్న మురికి నీటి కారణంగా వ్యాధుల బారిన పడాల్సి వస్తోంది. ఇంటిల్లిపాది జ్వరాలతో బాధపడుతున్నాం. నల్లాల నుంచి నిత్యం మురికి నీరు వస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. బిందెల్లో నింపిన నీరు డ్రైనేజీ వాటర్‌ను తలపిస్తోంది. దుర్వాసన వస్తుండటంతో నీళ్లు పట్టడం మానివేశాం. పూర్వం నుంచే గోదావరి నీరు తాగడం అలవాటు. అందుకే మినరల్ వాటర్ ఉపయోగించడంలేదు. ఇప్పటికైనా అధికారులు తాగునీటిని శుద్ధిచేసి, సరఫరా చేయాలి.

\- పూల మంజుల, గృహిణి

మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు సరి కాదు

మంచిర్యాలక్రైం, సెప్టెంబరు9 (ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు ప్రేంసాగర్‌రావుపై చేసిన వ్యాఖ్యలు సరైనవికావని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధి కార ప్రతినిధి సిరిపురంరాజేశం, యువజనకాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రావుల అనిల్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూత్వ భావాలు కలిగిన వ్యక్తి అన్ని మతాలు కావాలనుకునే వ్యక్తి ప్రేంసాగర్‌రావు అన్నారు. హిందూత్వం కోసం మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు ఏమిచేశారని ప్రశ్నించారు. బీసీలకు సముచిత స్థానం ప్రేంసాగర్‌రావు కల్పించారన్నారు. హిందూ ఉత్సవసమితి వేదికపై అనుచితవ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. తూముల నరేశ్ ఆలోసించి మైక్ లాక్కోవడం వల్లనే ఎలాంటి గొడవలు కాలేదన్నారు. హిందూఉత్సవసమితి ఆధ్వర్యంలో రాజకీయం చేయడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో తాజామాజీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి సిరిపురం రాజేశం

కుక్కల దాడిలో గాయపడ్డ చిన్నారికి న్యాయాధికారి పరామర్శ



గాయపడిన చిన్నారిని పరామర్శిస్తున్న న్యాయాధికారి ముకేష్

కాసిపేట, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల కుక్కల దాడిలో గాయపడిన చిన్నారి అక్షితను బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జి ముకేష్ మంగళవారం ముత్యంపల్లిలోని ఇంటి కి వెళ్లి పరామర్శించారు. కుటుం బీకులకు మనో ధైర్యాన్ని కల్పించారు. చిన్నారిపై కుక్క లు విచక్షణ రహితంగా దాడి చేయడం బాధా కరమన్నారు. ఇలాంటి సంఘటనలు పునరా వృతం కాకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని స్థానికులకు సూచించారు. నిరుపేద పేద కుటుంబానికి చిన్నారి కుటుంబాన్ని దాతలు ఆదుకోవాలన్నారు.

చిన్నారికి నగదు అందజేత

కుక్కల దాడిలో గాయపడిన అక్షిత తలకు తీవ్రగా యాలయ్యాయి. దీంతో స్థానికయువకు లు స్పందించి సోషల్ మీడియాలో దాతల నుంచి సహాయం కోసం పోస్టులు చేయడంతో జిల్లావ్యాప్తంగా చాలామంది స్పందించి నగదు ను పంపించారు. పోగైన రూ.80వేల నగదును జడ్జి ముకేష్ చేతుల మీదుగా చిన్నారి కు టుంబీకులకు అందజేశారు. మానవత్వంతో స్పందించి పెద్ద మొత్తంలో డబ్బులు జమ చేసి న స్థానిక యువకులను, దాతలను జడ్జి అభినందించారు.

ఆధునిక సాగు వైపు అడుగులు

- వ్యవసాయ యాంత్రీకరణకు సర్కారు ప్రోత్సాహం

7లో

వారోత్సవాలను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 11 నుం చి 17 వరకు జరిగే రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను విజయ వంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమా వేశంలో మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటం భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తికోసం నిజాం నవాబులకు వ్యతిరేకంగా జరిగిం దన్నారు. ఈ పోరాటం ఎంతో గొప్పదన్నారు. గ్రామస్థాయి నుంచి పట్టణ, మండల కేంద్రాల్లో సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహిస్తూ సాయు ధ పోరాట చరిత్రను అమరవీరులత్యాగాలను సదస్సుల్లో సమా జానికి తెలిసే విధంగా నాయకులు కృషి చేయాలన్నారు. ముగింపు సంభ ఈనెల 17న హైద్రాబాద్‌లోని రావినారాయణరెడ్డి ఆడిటోరియంలో జరుగుతుందని, ఈ ముగింపు సభకు ప్రజా సంఘాల నాయకులు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యు లు జోగుల మల్లయ్య, ఇప్పకాయల లింగయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కలీందర్‌అలీఖాన్, లింగం రవి, నాయకులు పోలు, పోచన్న, శంకరయ్య, మహేందర్‌రెడ్డి, సాంబయ్య, రామన్న, మొండి, నర్సయ్య ఉన్నారు.

అటవీ భూములను ఆక్రమిస్తే చర్యలు

- కలెక్టర్ కుమార్ దీపక్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్‌కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో అటవీ భూ ములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ సముదాయంలో అధి కారుల తో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పోలీసు, రెవెన్యూ, అట వీ అధికారులతో జిల్లా టాస్క్‌ఫోర్స్ టీం ఏర్పాటు చేశామన్నారు. అటవీ చ ట్టాలను ఉల్లంఘించి అటవీ భూముల ఆక్రమణకు పాల్పడితే క్రిమినల్‌కేసు లు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని గ్రామాల్లో ఆక్రమణకు గురైన అటవీ భూములకు సంబంధించి ఆక్రమణకు పాల్పడిన వ్యక్తులకు చట్టపరంగా నోటీసులు జారీ చేసి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్‌ఆశిష్‌సింగ్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, ఆర్డీవో శ్రీనివాసరావు, సీఐలు, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

- డీఈవో యాదయ్య



విద్యార్థుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్న డీఈవో యాదయ్య

కాసిపేట, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు మెను ప్రకారం భో జనం అందించాలని డీఈవో యాదయ్య అన్నారు. మంగళవారం మండ లం లోని చిన్నధర్మారం ప్రాథమిక పాఠశాల, మోడల్ హాస్టల్‌ను ఆయన పరి శీలించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అందించే ఆహారం రుచి, శుచిగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన విధంగా మెనూ ప్ర కారం భోజనం అందించాలన్నారు. హాస్టల్‌లో నెలకొన్న సమస్యల గురించి వి ద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తి గత శుభ్రత పాటించాలన్నారు. విద్యార్థుల సంరక్షణ గురించి కేర్ టేకర్‌కు ప లు సూచనలు చేశారు. హాస్టల్‌కు ఏఎన్ఎం పోస్టు మంజూరు చేసిప్పటికీ వి ధుల్లో చేరలేదని, ఈ పోస్టులో మరొకరితో భర్తీచేస్తామని తెలిపారు. రికార్డు లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డీఈవో వెంట ఎంఈవో వెంకటే శ్వర స్వామి, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

దసరా సెలవులో మార్పు చేయాలి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి) : గాంధీ జయంతి రోజున దసరా పండుగ వస్తున్నందున మరొక రోజు సెలవు ఇవ్వాలని హెచ్ఎంఎస్ బ్రాంచ్ కార్యదర్శి పొనగంటి అశోక్ కుమార్ కోరారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ వర్క్‌షాప్ డీజీఎం(ఈఅండ్ఎం) రవీందర్‌కు మంగళవారం వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో దసరా పండుగ అతి పెద్దదని, కార్మికులు తమ కుటుంబ సభ్యులతో ఘనం గా వేడుకలు నిర్వహించుకుంటారని అన్నారు. గాంధీ జయంతి రోజు దసరా రావడం వలన కార్మికుల్లో నిరాశ నెలకొందన్నారు. ఈ సెలవును మరునాడు ఇస్తే బాగుంటుందని కోరారు. ఒక పీహెచ్‌డీని కోల్పోతారని అన్నారు. వెస్టర్న్ కోల్ ఫీల్డ్స్‌లో దసరా సెలవు మార్పు కోసం సర్క్యులర్ జారీ చేశారని, సింగరే ణిలో సైతం అలాగే ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వర్క్‌షాప్ పిట్ కార్యదర్శి వినయ్ కుమార్, నాయకులు పవన్, సదయ్య, మహేష్, చరణ్ పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల రాస్తారోకో

హాజీపూర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వడ్డనేపల్లి పీఏసీఎస్‌లో మంగళ వారం ఉదయం యూరియాకోసం రైతులు రాస్తారోకో చేపట్టారు. పదిరోజులుగా పీఏసీఎస్ ఆగ్రోస్‌లో యూరియా అడపాదడపా తీసుకొచ్చి లైన్‌లో పొద్దంతా నిలబడితే ఒకటే బస్తా ఇచ్చే వారు. కాని నాలుగు రోజులుగా మండలంలో యూరియా సరఫరా ఆగిపోయిందని ఉదయం బస్తాలకోసం వచ్చి ఎదురుచూస్తే ఇప్పుడు లోడ్ రాలేదని చెప్పడంతో ఆవేదన చెందారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించు కోకపోవడం తో చేసేదేమిలేక రోడ్డుపై ఆందోళనకు దిగామ న్నారు. పలు గ్రామాలకు చెందిన రైతులు ధర్నాలో పాల్గొనగా సమాచారం అందుకు న్న ఎస్ఐ స్వరూపరాజు సంఘటన స్థలానికి వెళ్లి రైతులకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. రైతులు యూరియా కావాల్సిందేనని భీష్మించి కూర్చున్నారు. వ్యవసాయాధికారి క్రిష్ణకు సమా చారం అందించగా అక్కడికి చేరుకొని ఉన్నతాధికారులతో మాట్లాడి మంగళవారం రాత్రివరకు 20టన్నుల యూరియా పీఏసీఎస్‌కు వస్తుందని తెలుపడంతో రైతులు ధర్నా విరమించారు.



ధర్నా చేస్తున్న రైతులతో మాట్లాడుతున్న ఎస్ఐ స్వరూప్ రాజ్

దండేపల్లి: రైతులందరికీ సరిపడా యూరి యా అందజేస్తామని మండల వ్యవసాయాధి కారి గొర్ల అంజిత్‌కుమార్ తెలిపారు. మంగళ వారం మండలంలోని ముత్యపేట రైతు వేదిక వద్ద క్లస్టర్ పరిధిలో రైతులకు యూరియా బస్తాలను పంపిణీ చేశారు. మన మండలానికి 170 టన్నుల యూరియా ఈనెల 15లోపు రాను న్నదన్నారు. ద్వారక వేదికలో 10టన్నులు, ముత్యంపేట రైతు వేదికలో 10టన్నుల, దండే పల్లి సొసైటీకి 20 టన్నులు, మిగితా 130 టన్నుల యూరియాను ఈనెల 12 నుంచి 15 వరకు ఆయా క్లస్టర్లులో రైతులకు అందజే స్తామన్నారు.



కిష్టాపూర్‌లోని డీసీఎంఎస్ కేంద్రం వద్ద యూరియా కోసం బారులు తీరిన రైతులు

జైపూర్ : మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంతో పాటు కిష్టాపూర్‌లోని డీసీఎం ఎస్ కేంద్రాల వద్ద మంగళవారం యూరియా కోసం రైతులు బారులు తీరారు. యూరియా కోసం ఉదయమే కేంద్రాల వద్దకు పెద్ద సంఖ్య లో రైతులు చేరుకున్నారు. దీంతో శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్, ఎస్ఐలు శ్రీధర్, సంతోష్, శ్వేతల ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వ హించారు. పోలీసు పహారా మధ్య రైతులకు ఒక్కొక్కరికి రెండు బస్తాల యూరియా అందజేశారు.